జనం రిపోర్టర్
జనం
జనశ్రేయస్సే మా బాధ్యత

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
Janam Reporter
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948

సంపుటి: 01 | సంచిక: 180 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | బుధవారం, 23 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వెల రూ: 05/-

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad

## ధరణి పోర్టల్ నిర్వహణ
# ఎన్ఐసీకి అప్పగింత

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ
- ధరణి పోర్టల్ నిర్వాహణ బాధ్యతలను మూడేళ్ల పాటు ఎన్ఐసీకి అప్పగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ పేర్కొంది

ధరణి
తెలంగాణ ప్రభుత్వం

## బీఎస్ఎన్ఎల్ లోగో మారింది

- యూజర్ల కోసం కొత్తగా ఏడు సర్వీసులు అందుబాటులోకి ప్రభుత్వ టెలికం సంస్థ..!
- మొబైల్ టారిఫ్ పెంపుపై బీఎస్ఎన్ఎల్ ప్రకటన
- సమీప భవిష్యత్తులో టారిఫ్ పెంచబోమని ప్రకటించిన బీఎస్ఎన్ఎల్
- వినియోగదారుల సంతోషం, విశ్వాసం గెలుచుకోవడం ముఖ్యమన్న చైర్మన్
- ఇప్పటికే టారిఫ్ పెంచిన ప్రైవేటు ఆపరేటర్లు

## తీవ్ర తుఫానుగా
# వాయుగుండం

- ఈ జిల్లాలకు వర్ష సూచన
- తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం
- గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు

హైదరాబాద్

తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ - మిగతా3లో


## ప్రజాభిప్రాయ సేకరణపై ఉత్కంఠ



- 63.8 ఎకరాల్లో రూ.1,400కోట్లతో అంబుజా సిమెంట్ పరిశ్రమకు ప్రతిపాదన
- నేడు ప్రజాభిప్రాయ సేకరణ
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- వ్యతిరేకిస్తున్న పార్టీలు, ప్రజాసంఘాలు

## శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ.. కీలక వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- శాంతి పునరుద్దరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుంది
- "రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను
- శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం
- మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి.





## బీఆర్ఎస్ నేతలకు
# ఇంకా బుద్ధి రావడం లేదు

- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ధ్వజం
- 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు
- నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నాం
- పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం
- విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్
- పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా - మిగతా3లో

## మూసీ ఆందోళనలు...
# ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

- లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది
- మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది.
- అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది.




హైదరాబాద్

గ్రేటర్ రాజకీయాల్ని మూసీ నది అంశం అట్టుడికిస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది . మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూసీ ప్రక్షాళన జరగాల్సిందే అని విపక్షాలకు సవాళ్లు విసురుతుండటం చర్చనీయాంశంగా మారిందితెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని - మిగతా3లో



## సీఆర్పీఎఫ్ స్కూళ్లకు
# బాంబు బెదిరింపు

- ఢిల్లీ పలు రాష్ట్రాల్లో సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు
- సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు
- సోమవారం అర్ధరాత్రి మెయిల్ రూపంలో బెదిరింపు
- దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు
- సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్లో పోలీసుల తనిఖీలు

# బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు.

**మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలి:**



మంత్రి పొన్నం ప్రభాకర్

భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. గూగుల్ మ్యాపుల్లోనే కేటీఆర్ అధ్యయనం చేయకుండా ఫారిన్ టూర్‌లు ఎందుకు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు.

**బీఆర్ఎస్ నేతలకు అడ్డొస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారు: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఏబీఎన్‌తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఎదురు దెబ్బ తగిలింది. 39 స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్‌కు గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రమే ఊరట లభించింది. గ్రేటర్లో అధికార కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యమే లభించలేదు. బీజేపీ సైతం గోషామహల్ సీటుతోనే సరిపెట్టుకుంది. ఎంఐఎం గెలుపొందిన స్థానాలు మినహా అన్నీ బీఆర్ఎస్ సొంతం చేసుకుంది. తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అకాల మరణంతో కంటోన్మెంట్ సెగ్మెంటుకి జరిగిన బైపోల్స్‌లో కాంగ్రెస్ ఖాతా తెరిచి బీఆర్ఎస్ సిట్టింగు సీటుని గల్లంతు చేసింది. అప్పటికే ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి దానం నాగేందర్ కాంగ్రెస్ పంచకు చేరారు. మరికొందరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ని వీడడానికి రెడీగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తాను పార్టీ మారలేదని బహిరంగ ప్రకటన చేసినా.. ఆయన పార్టీ మారిపోయారని గులాబీ నేతలే రచ్చ చేస్తున్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య గ్రేటర్లో పార్టీ పట్టు నిలుపుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా తయారైంది.. ఆ క్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తమ ఉనికి కోసం పాకులాడుతున్న గులాబీ పెద్దలకు మూసీ, హైడ్రా అంశాలు అయాచిత వరాలుగా మారాయి. మూసి అంశాన్నే బేస్ చేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేయాలని చూస్తుంది. హైదరాబాద్ శ్రేయస్సు, భవిష్యత్తు అవసరాల కోసం మూసీ ప్రక్షాళన జరగాలని కాంగ్రెస్ సర్కారు పట్టుదలతో ఉంది. అయితే అది ప్రక్షాళన కాదు మూసీ సుందరీకరణ అంటూ, ప్రభుత్వ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసమే ఇదంతా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. అయితే మూసి రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయింది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే.. ఆ విషయాన్ని తెరమరుగు చేసే విధంగా మూసీ బాధితులకు అండగా నిలుస్తామంటూ గులాబీ నేతలు హడావుడి





మొదలుపెట్టారు. ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతంలో బాధితుల పరామర్శ పేరుతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు మూసీ అంశాన్ని రగిలిస్తూనే ఉండాలని . మూసీ పరివాహక ప్రాంత నియోజకవర్గ ఎమ్మెల్యేలు రోజుకొకరు ఆ ప్రాంతాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ ఆదేశాలు జారీ చేసింది. ఇదే ఆంశంపై గ్రేటర్ పరిధిలో భారీ బహిరంగసభ పెట్టేందుకు ప్లాన్ చేస్తుంది గులాబీ పార్టీ. మరోవైపు బీజేపీ కూడా మూసీ అంశంతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తుంది . ఈ నెల 23, 24న మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకంగా ఎంపీ, ఎమ్మెల్యేలతో మూసి పరీవాహక ప్రాంతాలలో పర్యటిస్తామని, అలాగే 25 న పెద్ద ఎత్తున ధర్నా చేయబోతున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతాల్లో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ వంటి ముఖ్యనేతలందరూ పర్యటిస్తున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రెండో స్థానాన్ని దక్కించుకున్న బీజేపీ.. ఈసారి మేయర్ పీఠం సాధించేలా పావులు కదుపుతుంది. అందులో భాగంగానే మూసీ అజెండాగా ప్రజల్లోకి వెళ్లుతూ.. మేజార్టీ స్థానాలను సాధించాలనే లక్ష్యంతో కార్యచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. మొత్తానికి గ్రేటర్ ఎన్నికల పుణ్యమా అని మూసీ వ్యవహారమే అన్ని పార్టీలకు పొలిటికల్ అజెండాగా మారిందిప్పుడు.

# హస్తం గూటికి మరో ఎమ్మెల్యే ?

**మహబూబ్‌నగర్ :** అన్ని నియోజకవర్గాల్లో ఓ లెక్క అక్కడ ఓ లెక్క అన్నట్టు కొనసాగుతుంది అక్కడ పరిస్థితి. ఎక్కడైనా ఎమ్మెల్యేలు క్యాంప్ ఆఫీసులో కనిపిస్తారు కానీ ఆ ఎమ్మెల్యే నియోజకవర్గంలో క్యాంపు ఆఫీసు ఉన్న సంగతే మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. క్యాంపు ఆఫీసులో కార్యకలాపాలు కలిసి రావన్న సెంటిమెంట్‌లో ఆ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ఏకంగా పాడు పెట్టేస్తున్నారు. దీంతో ఆయన్ని కలవడానికి నియోజకవర్గ ప్రజలు సరిహద్దు దాటి పక్క రాష్ట్రం పోవాల్సి వస్తుందంట. నియోజక వర్గం కంటే నాకు ఇక్కడే కంఫర్ట్ అన్నట్లు వ్యవహరిస్తున్న ఆ గులాబీ పార్టీ ఎమ్మెల్యే ఎవరు?గద్వాల జిల్లాలోని అలంపూర్ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజక వర్గం నుంచి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధి విజయుడు గెలుపొందారు. అప్పటి వరకు కొనసాగిన సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంను కాదని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించిన వ్యక్తికి గులాబీ బాస్ టికెట్ కేటాయించారు. వెంకట్రామిరెడ్డి అనుచరుడు, ఎలాంటి రాజకీయ అనుభవం లేని ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజయుడుకి టికెట్ ఇచ్చారు. వెంకట్రామిరెడ్డి అన్ని తానై వ్యవహరించి విజయుడిని గెలిపించుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది . గెలిచిన విజయుడు నియోజక వర్గంలోని అలంపూర్ క్యాంప్ ఆఫీస్ వైపు తొంగి కూడా చూడకపోవడంపై నియోజక వర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే నివాసంతో పాటు , ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత కేసిఆర్ ప్రభుత్వంలో క్యాంపు ఆఫీస్ ల నిర్మాణం జరిగింది . అయితే క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గులాబీ పార్టి ఎమ్మెల్యే విజయుడు మాత్రం పక్క రాష్ట్ర మైన , కర్నూలు లోని ఎమ్మెల్సి చల్లా వెంకట్రామిరెడ్డి కాంపౌండ్ నే తన కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. దాంతో తమ అవసరాల కోసం ఎమ్మెల్యేను కలవాల్సిన వారంతా రాష్ట్ర సరిహద్దు దాటి కర్నూలు పోవాల్సి వస్తుంది. కర్నూలులోని ఎమ్మెల్సి చల్లా వెంకట్రామి రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే విజయుడి కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించడంతో అలంపూర్ నియోజక వర్గం పాలన అంతా ఆ గది కేంద్రంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాలు తీసుకోవాలన్నా.., తమ బాధలు చెప్పుకోవాలన్నా, నియోజక వర్గం లోని ఆయా మండలాల నుంచి కర్నూలులోని చల్లా కాంపౌండ్ బాట పట్టాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు. కర్నూలు పట్టణం నియోజక వర్గానికి సరిహద్దు ప్రాంతం అయినప్పటికీ వివిధ మండలాల నుంచి కర్నూలు వెళ్లడమనేది వ్యయ ప్రయాసలతో కూడిన అంశమే. నియోజక వర్గంలో క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా పాలన ఉంటే అన్నింటికి సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. అదలా ఉంటే అలంపూర్ చౌరస్తా లో లక్షల వ్యయంతో నిర్మించిన క్యాంప్ ఆఫీస్ నుంచే మాజీ ఎమ్మెల్యే అబ్రహం కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే వారు . క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా సిబ్బంది నియామకం చేపట్టి , వివిధ మండలాల నుంచే వచ్చే వారి నుంచి వినతులు , దరఖాస్తులు స్వీకరించి అక్కడి నుంచే ప్రభుత్వ పథకాల పంపిణీ చేపట్టే వారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు టికెట్ దక్కక పోవడంతో చల్లా ఆశీస్సులతో విజయుడు టికెట్ దక్కించుకుని గెలుపొందారు . అబ్రహంకు క్యాంప్ ఆఫీస్ కలిసి రాక పోవడం వల్లనే అలా జరిగిందని , అక్కడి నుంచి ఎమ్మెల్యే పాలన వ్యవహారాలు నడిపిస్తే తనకు కూడా భవిష్యత్ ఉండదనే సెంటిమెంట్‌తో ఎమ్మెల్యే విజయుడు క్యాంప్ ఆఫీస్ వైపు కూడా తొంగి చూడటం లేదని గులాబీ శిబిరం లో చర్చ సాగుతుంది . అదేమి కాదు , అన్నీ తానై వ్యవహరించి టికెట్ ఇప్పించుకోని గెలిపించుకున్న ఎమ్మెల్సి చల్లా.. ఎమ్మెల్యే విజయుడు మరో పవర్ పాయింట్‌లా తయారవుతారనే ముందు జాగ్రత్తతో ?తన పర్యవేక్షణ లో కార్యకలాపాలు కొనసాగేలా జాగ్రత్త పడ్డారని మరికొందరు చర్చించుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో నియోజకవర్గం లో పాలన వ్యవహారాల్లో అన్ని కీలక నిర్ణయాలకు సంబంధించి ఎమ్మెల్సీ చల్లా గ్రీన్ సిగ్నల్ తరువాతే ఎమ్మెల్యే విజయుడు ఒకే చెప్తారు. త్వరలో వీరు గులాబీ గూటికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎలాంటి రాజీకీయ అనుభవం లేని విజయుడు.. భవిష్యత్‌పై భరోసా లేకున్నా చల్లా వెంకట్రామిరెడ్డి నిర్ణయాన్ని కాదన లేకపోతున్నారంట. మొత్తం మీద గత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో జనాలతో కళకళలాడిన అలంపూర్ క్యాంప్ ఆఫీస్ , ఇప్పుడు ఆఫీసుకు వచ్చే వారు లేక వెలవెలబోతోంది . లక్షల రూపాయల ప్రజా ధనం తో నిర్మించిన ఆ భవనాన్ని వినియోగంలోకి తేవాలని. భవనానికి ఏదైనా వాస్తు దోషం ఉంటే మరమ్మత్తులు చేయించుకుని.. ఎమ్మెల్యే నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానికులు కోరుతున్నారు. మరి ఎమ్మెల్యే రిమోట్ తన చేతిలో పెట్టుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి దీనిపై ఎలా రియాక్ట్ అవుతారో? చూడాలి.



## ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి.. గురుకులాలను బాగు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్



మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయపడటం దురదృష్టకరమని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని.. ప్రభుత్వ పట్టింపు లేనితనం పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణమయ్యాయని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయని మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## తీవ్ర తుఫానుగా వాయుగుండం..

-మొదటిపేజీ తరువాయి

వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## ఎన్ఐసీకి చేతికి ధరణి పోర్టల్

-మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రంగంలోకి సైబర్ కమాండోలు...




హైదరాబాద్ : తెలంగాణలో రూ.759 కోట్లు, మహారాష్ట్రలో రూ.990 కోట్లు, ఉత్తరప్రదేశ్లో 721 కోట్లు, తమిళనాడులో 662 కోట్లు, గుజరాత్లో 650 కోట్లు.. ఇదీ రాష్ట్రాలవారీగా సైబర్ నేరగాళ్లు ఏడాది కాలంలో కొల్లగొట్టిన సొత్తు విలువ. సైబర్ నేరాలపై 2023లో 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌కు దేశవ్యాప్తంగా 11, 28,265 ఫిర్యాదులు వచ్చాయి. ఆయా బాధితులు మొత్తం రూ.7,488.6 కోట్లు కోల్పోయారు. ఈ సైబర్ ముఠాల ఎత్తుల్ని చిత్తు చేసేందుకు కేంద్ర హోంశాఖ సైబర్ కమాండోలను రంగంలోకి దించబోతోంది. శిక్షణ పూర్తి చేసుకుని త్వరలో రంగంలోకి దిగబోతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యల్లో సైబర్ నేరాలు ఒకటి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అయితే ప్రస్తుతం వీటిపై ఉక్కుపాదం మోపేందుకు సైబర్ కమాండోలను కేంద్రం సిద్ధం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పోలీసులను సైబర్ కమాండోలుగా తీర్చదిద్దబోతోంది. వచ్చే ఐదేళ్లలో సుమారు 5,000 మందిని రంగంలోకి దించాలని కేంద్ర హోంశాఖ లక్ష్యంగా పెట్టుకొంది. ఈ బాధ్యతను ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)కి అప్పగించింది. ఈ క్రమంలోనే తొలి విడతగా 346 మందిని ఎంపిక చేసింది. ముందుగా రాష్ట్రాల పోలీసులతోపాటు కేంద్ర పోలీస్ సంస్థలు, కేంద్ర పారామిలిటరీ బలగాల నుంచి 2023 అక్టోబరు 5న నామినేషన్లను ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా 1,128 దరఖాస్తులు రాగా?. ఈ ఏడాది ఫిబ్రవరి 24న 32 కేంద్రాల్లో శారీరక సామర్థ్య, రాతపరీక్షలు నిర్వహించారు. వీటిలో 747 మంది ఎంపిక కాగా?. వారిలో 346 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. ఈ సైబర్ కమాండోలకు ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి.. సైబర్ నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, ఛేదన తదితర అంశాల్లో మెరికలుగా తీర్చిదిద్దనున్నారు. సైబర్ కమాండోలుగా ఎంపికైన వారికి ఐఐటీ నిపుణుల పర్యవేక్షణలో పాఠాలు చెప్పించబోతున్నారు. జాయింట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సమన్వయ), సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్(సీఎఫ్ఎంసీ) తదితర కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తారు. హైదరాబాద్లోని సర్దార్ వల్లభ్బాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీతోపాటు కాన్పూర్, కొట్టాయం, నయా రాయ్పూర్ ఐఐటీలు, గాంధీనగర్ రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీ(ఆర్ఆర్‌యై). ఢిల్లీ, గోవా, గాంధీనగర్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలు, పుణె డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ(డీఐఏటీ) తదితర ప్రఖ్యాత సంస్థల్లో తర్ఫీదు ఇస్తారు. ఆరు నెలల అనంతరం కమాండోలు విధుల్లోకి చేరనున్నారు. వీరు సొంత రాష్ట్రాల్లో ఐదేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ శిక్షణ కోసం తెలంగాణ నుంచి వరంగల్ పోలీస్ కమిషనరేట్లో డిప్యూటీ అనలిటికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత కుమార్ ఎంపికయ్యారు. బీటెక్ సీఎస్‌ఈ చదివిన ప్రశాంత్ కుమార్‌కు సాంకేతికతపై పట్టు ఉండటంతో కానిస్టేబుల్‌గా ముందు నుంచీ సైబర్ నేరాల విభాగంలోనే ఉన్నారు.

# ప్రభుత్వం కట్టాల్సిన కరెంట్ బిల్లు రైతుల నెత్తి మీద పెట్టిన ప్రభుత్వం



అమరచింత మక్తల్ అక్టోబర్ 22 జనం రిపోర్టర్ మక్తల్ నియోజకవర్గం లో రైతులకు సాగునీరు అందించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఫ్టులకు గత ప్రభుత్వాలు ఎన్నడు కరెంట్ బిల్లు మోపలేదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తన నివాస గృహంలో రైతుల పక్షాన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం పుంజనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అనుసంధానం తోటి ప్రభుత్వమే లిఫ్టు కరెంట్ బిల్లు చెల్లించాల్సి ఉంటుందని ప్రస్తుత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని పుంజనూర్ లిఫ్టు కరెంట్ బిల్లు చెల్లించాలని రైతులకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం ఉన్నారు ముడుమాల్ ఎత్తిపోతల పథకం శ్రీ రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ వారికి కరెంట్ బిల్లు చెల్లించాలంటూ 01/07/2024 రెండు కోట్ల 43 లక్షల 338 రూపాయలతో ఒక నోటీసు జారీ చేయడంతో పాటు 01/10 2024 రెండు కోట్ల 63 లక్షల 17512 రూపాయలు చెల్లించాలంటూ మరో నోటీసు జారీ చేయడం చూస్తుంటే రైతుల పైన ప్రభుత్వం కరెంట్ బిల్లు మోపి చివరకు లిఫ్ట్ లను బంద్ చేసి రైతులను ఆగం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఆలోచన చేస్తుందన్నారు గతంలో ఏ ప్రభుత్వం లిఫ్ట్ లకు కరెంట్ బిల్లు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వలేదని ప్రస్తుతం తెలంగాణలో మార్పు కోసం నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు నెత్తిన కరెంట్ బిల్లు కట్టాలంటూ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే గత ప్రభుత్వంలో రైతులకు రావాల్సిన రైతుబంధును సైతం మింగేసి నేడు కరెంట్ బిల్లుతో రైతులను కష్టాలపాలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగా ఇరిగేషన్ అధికారులు స్పందించి పుంజనూర్ లిఫ్టు పరిధిలోని పుంజనూర్ కోల్వూర్ సత్యరం ముడుమాల్ గజరం దొడ్డి గ్రామాల రైతులకు కరెంట్ బిల్లు మోత వేయకుండగా ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి తరపున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ముక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు గుర్లపల్లి గాలి రెడ్డి టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఈశ్వర్ యాదవ్ స్వామి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ను ప్రారంభించిన వేగేశన నరేంద్ర వర్మ



**జనం రిపోర్టర్ బాపట్ల** బాపట్ల పురపాలక సంఘం నందు నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ వద్ద గల వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి రైతు బజార్ ను వేగేశన నరేంద్ర వర్మ మరియు బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలిసి ప్రారంభించారు.రైతులు మరియు స్వయం సహాయక సంఘాలా సభ్యులు ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రారంభించి పరిశీలించారు. అనంతరం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ గతంలో రైతులు రోడ్డు పై వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ కు మరియు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడం వలన రైతు బజార్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలందరును కూడా ఇది గమనించి రైతు బజార్ నందు విక్రయాలు చేయవలసినదిగ ఆయన ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకపై రోడ్డుపై ఎటువంటి విక్రయాలు జరగకుండా చూడాలని పోలీస్ మరియు పురపాలక సంఘ సిబ్బందికి ఆయన సూచించారు.మార్కెట్ పరిసరాలను శాసన సభ్యుల వారు మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి తో కలిసి పరిశీలించారు మార్కెట్ దగ్గర రోడ్ల పై వున్న ఆక్రమణలను ఆయన దగ్గరుండి తొలగించారు, పార్కింగ్ మరియు ఇతర అంశాలపై కమీషనర్ వారికి కొన్ని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రమేష్ , వ్యవసాయ శాఖ మరియు మునిసిపల్ రెవిన్యూ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖమంత్రిగా ఉన్నప్పుడు డి ఎస్ సి గ్రూపు ఆన్ ఉద్యోగాలు కడియం శ్రీహరికి గుర్తుకు రాలేదా



న్యూస్ హన్మకొండ హన్మకొండ జిల్లా కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజునేత మాట్లాడుతూ పదవులకోసం పార్టీలు మారే కడియం శ్రీ హరి లాంటి నీతి నిజాయితీ నైతికవిలువలు లేని వ్యక్తి కి బండి సంజయ్ కుమార్ ను కానీ బీజేపీ నాయకులగురించి మాట్లాడే నైతిక హక్కేలేదాని అన్నారు అదేవిదంగా కెసిఆర్ ప్రభుత్వం లో ఉన్నంత విద్యాశాఖ మంత్రి ఉపాముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు డి ఎస్ సి గ్రూపు ఆన్ ఉద్యోగాలు ఎందుకు గుర్తుకు రాలేదో కడియం శ్రీహరి చెప్పాలని అన్నారు పార్టీలు మారగానే నైతిక విలువలు లేకుండా అధికారమే లక్ష్యం గా రోజుకో పార్టీమారే కడియం శ్రీహరి లాంటి నాయకులు మాట్లాడం సిగ్గు చెటని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజునేత అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మేధావులు ఉద్యోగానిరుద్యోగులు రోజుకో పార్టీ మరే కడియం శ్రీహరి రాజకీయ నిరుద్యోగి కాబట్టి గుంట కాడి నక్కవాలె మంత్రి పదవి కోసమే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను విమర్శలు చేస్తున్నారని అన్నారు అదేవిదంగా తెరాస పార్టీ టికెట్ పై పోటీ చేసినప్పుడు తెల్వదా 7 లక్షలకోట్ల అప్పులు చేశారాని అప్పుడు నివ్వు కెసిఆర్ ప్రభుత్వం లో భాగస్వామి అవునా కదా చెప్పాలని అదేవిదంగా జీవో 29 వలన ఆదివాసీ దళిత బహుజన వర్గాల విద్యార్థులకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి జీవో 29 రద్దుచేసి పరీక్షలు నిర్వహించలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజునేత అన్నారు

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నిదానపురం చందు నియామకం





**చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 22** చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిజానపురం చందును నియమిస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక ఉత్తర్వులు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేయుడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ....తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మాకర్ రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు మహేష్, పురం రాజేశం, పెరుమల గంగయ్య,కొట్టె అశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి,పెద్ది రాజేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వెలగలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు

రాజవొమ్మంగి, అక్టోబర్ 22 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాధమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలగలపాలెం గ్రామంలో మంగళవారం డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిన్నాయమ్మ, శేషారత్నం,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు




# రక్తదానం చేయండి మరొకరికి ప్రాణదాతలుగా నిలువండి

హసన్ పర్తి మండలం అక్టోబర్ 22 జనం రిపోర్టర్ రక్తదాన శిబిరంలో పాల్గొన్న జయగిరి యువత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, హసన్ పర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో విజ్ఞప్తి మేరకు,జయగిరి గ్రామ ప్రజలు,యువత,ఆటో యూనియన్ నాయకులు,పాత్రికేయ మిత్రులు స్వచ్ఛందంగా వెళ్లి మడికొండ నందు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగినది,కావున హసన్ పర్తి పోలీస్ తరపున, సిఐ చేరాలు, ఎస్ఐ దేవేందర్, విలేజ్ పోలీస్ ఆఫీసర్, యు,విద్యాసాగర్, రక్తదానం చేసిన వారిని అభినందించారు రక్తదానం చేసిన వారి దాతల వివరాలుయాటకాల రంజిత్, గీకురు శివాజీ,పల్లె రవి,చింత శ్రీనివాస్, తాళ్ల పెల్లి కరుణాకర్, జనగాని కోటేష్, తదితరులు పాల్గొన్నారు



# మడ్లపూడి నాగమల్లేశ్వరరావు గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ

అక్టోబర్ 22 పొదిలి జనం రిపోర్టర్ ఈరోజు బాపట్ల జిల్లా కారుమూరు వాస్తవ్యులు శ్రీ మడ్లమూడి నాగమల్లేశ్వరరావు గారి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో వందమంది నిరుపేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది



# తెలంగాణ రాష్ట్రం లోనే మొదటిసారిగా ఈ బంగారు..






**నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 22.** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ 4వ సంవత్సరం చదువుతున్న ఎన్. లావణ్య, ఫిబ్రవరి 2024లో జరిగిన పరీక్షలో తెలంగాణ కె ఎన్ ఆర్. యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో ఈఎన్టి సబ్జెక్టులో మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని అందుకుంది. హైదరాబాద్‌లో జరిగిన సౌత్ జోన్ ఏవో ఐ (ఈ ఎన్ టి) సదస్సు లో ఆమెకు 20 అక్టోబర్ 2024న పతకాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్రం లోనే మొదటిసారిగా ఈ బంగారు పతకం జిజిహెచ్ విద్యార్థినికి రావడం గర్వంగా ఉందని డాక్టర్ పతిమరాజ్ తెలిపారు. ఇందులో డా. హరీష్ స్వామి, ఇంఛార్జ్ విభాగాధిపతి మరియు అసోసియేట్ ప్రొఫెసర్, డా. కాత్యాయిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు..

# లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుంటి ఎల్లయ్య ఏకగ్రీవం

**– అధ్యక్షుడిగా ఐదవ సారి బాధ్యతలు స్వీకరణ**



**చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 22** లారీ ఓనర్ల యొక్క సమస్యలని,వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఎల్లవేళల కృషి చేస్తానని చొప్పదండి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటి ఎల్లయ్య అన్నారు.ఆదివారం జరిగిన లారీ అసోసియేషన్ చొప్పదండి ఎన్నికలలో అధ్యక్షునిగా గుంటి ఎల్లయ్య ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు. మాట్లాడుతూ.... రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అసోసియేషన్ ఎన్నికలలో గత నాలుగు పర్యాయాలుగా అసోసియేషన్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించానని,అదే నమ్మకంతో ఐదవ సారి కూడా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చేస్తున్నానని ఆయన అన్నారు.కార్యదర్శి గా ఆవుల లక్ష్మణ్,ఉప అధ్యక్షులు గా నలుమాచు కాశీనాదం,మేడి మల్లేశం,సహాయ కార్యదర్శి గా జాతరకొండ పర్వతాలు, మందల రాజిరెడ్డి,కోశాధికారి గా కటుకం మల్లికార్జున్,ముఖ్య సలహాదారు కొల్లూరి ఆనందం,తొడుపునూరి లక్ష్మయ్య,మాదురి శ్రీనివాస్ మరియూ కార్యవర్గ సభ్యులు గా చేపూరి రాజు,యం. డి.రహీం,మునిగంటి శ్రీనివాస్,గొల్లిపెల్లి రాజేందర్,పొట్టల శ్రీనివాస్,జెట్టి మల్లేశం, యం.డి.సులేమాన్,పెసరి శ్రీనివాస్ లు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్ జయంతి

**– దాస్యం వినయ భాస్కర్**



**హసన్ పర్తి మండలం అక్టోబర్ 22 జనం రిపోర్టర్** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా కొమురం భీమ్ జయంతి నిర్వహణ నాయిని నర్సింహా రెడ్డి వర్ధంతి నిర్వహణ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని తెలిపారు ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్ కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కొమురం భీమ్ జయంతులు, వర్ధంతుల అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. నాయిని నర్సింహా రెడ్డి కార్మిక పక్షపాతి తెలంగాణ ఉద్యమంలో వారు ఎంతో కీలక భూమిక పోషించారు టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా వారు పార్టీకి ఎంతో సేవ చేశారు కార్మిక శాఖ మంత్రిగా హోం శాఖ మంత్రిగా వారు తెలంగాణకు ఎనలేని సేవలు చేశారు కార్మికుల కోసం అనేక చట్టాలను అమలు చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారు కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, జానకి రాములు, యాకుబ్, కోటేశ్వర్ రావు, విజయ్, రఘు, రామ్మూర్తి, శ్రీధర్ రావు, గౌస్, ప్రశాంత్, శ్రీకాంత్, రాకేష్, స్నేహిత్, శ్రీనివాస్, దేవమ్మ, రాజేష్, మహమూద్, రజినీ కుమార్, వెంకన్న, కనకరాజు, చిన్న, మహేష్, వీరు, ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు

# 25న. మునిసిపల్ కార్మికుల చలో హైదరాబాద్....

**– సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు...**



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 22. మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం మంగళవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26,000 ఇస్తామని, తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది, అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని , అదేవిధంగా పెద్దపల్లి మున్సిపల్లో పనిచేస్తున్న కార్మికులకు ఒక సంవత్సరం సబ్బులు,బట్టలు,చెప్పులు,నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని,రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్ లో ఉన్న విధంగా కార్మికులకు ఒక్క పూట పని చేయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని, డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకొని ,మునిసిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు, పోరాటాలకు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ ఆరెపల్లి చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, పెద్దపల్లి మున్సిపాలిటీలో నాయకులు మహంకాళి సురేష్ . బొంకూరి సాగర్, కుక్కఅన్వేష్, సుద్దాల సతీష్, సలిగంటి పద్మ, మద్దెల రాజయ్య, బొంకూర్ శంకర్, కలవల కొండయ్య, కాదాశి లక్ష్మి, ఈర్ల భూమయ్య తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు

**నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 22.** నిజామాబాద్ జిల్లాలోని సివిల్ సప్లై కార్పొరేషన్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఏఐటీయూసీలో చేరడం జరిగింది. వీరికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య నాయకులు పి సుధాకర్, పి .హనుమాన్లు, ఎన్. దేవేందర్ లు కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఔట్సోర్సింగ్ పద్ధతిన వీరిని నియామకం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆపరేటర్లకు కేటాయించిన జీవో ప్రకారం వేతనాలను చెల్లించకుండా తక్కువ వేతనాలతో పనిచేయించుకోవటం అంటే శ్రమ దోపిడీకి పాల్పడటం తప్ప మరొకటి కాదన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను హమాలీ, స్వీపర్ కార్మికుల మాదిరి సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించి ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీలో చేరిన వారిలో కే. పవన్ ,ఎండి .నజీర్ అహ్మద్ ,బి .సునీల్ ,టి .సందీప్, పి .గోపి, ఎం .దేవ్ సింగ్, జి. హరికృష్ణ ,కె .లక్ష్మణ్ ఉద్యోగులు జాయిన్ కావడం జరిగింది



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 22 జనం రిపోర్టర్ మక్తల్ నియోజకవర్గం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామములో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని మక్తల్ శాసనసభ్యులు, వాకిటి శ్రీహరి ఆదేశాలతో మంగళవారం గ్రామపంచాయతీ దగ్గర లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని, కచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీరామ్ రెడ్డి, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాములు.కుర్వ రా%శీ%చెంద్రి,బోయ ఖాజన్న,కుర్వ విష్ణు.హరీష్ గౌడ్.వడ్ల సత్తన్న.కుర్వ సత్యన్న.ఆటోరవి.ఉపేందర్ గౌడ్.మున్నూరు శ్రీనివాసులు, పంచాయతి కార్యదర్శి హరిరాము సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సహకారంతో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కామాక్షి అమ్మవారి దేవాలయంలో బోర్ ఏర్పాటు....

**రజకుల సౌకర్యార్థం దోబీ ఘాట్ నీటి వసతికి బోర్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం: అక్టోబర్ 22. మంగళవారం 9వ. డివిజన్ జనకామ గ్రామంలోని శ్రీ కామాక్షి అమ్మవారి దేవాలయంలో నీటి వసతి లేక భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, అదేవిధంగా జనగామ గ్రామానికి సంబంధించిన రజకుల ప్రయోజనార్థం ధోబిఘాట్ లో నీటి వసతి లేక నిరుపయోగంగా మారకూడదన్న సదుద్దేశంతో, స్థానిక నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి వారి సౌజన్యంతో బోర్ వేపించడం జరిగినది. అమ్మవారి ఆలయంలో భక్తుల ప్రయోజనార్థం బోర్ అవసరం ఉన్నదని తెలియజేసిన వెంటనే స్పందించి, సింగరేణి వారి సహకారంతో బోరు వెపించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి ఆలయ కమిటీ వారి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా రజక సంఘం నాయకుల విజ్ఞప్తి మేలుకోకు నిరుపయోగంగా మారిన ధోబి ఘాట్ సంబంధించి, రజకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బోర్ వేపించి దోబీ ఘాట్ ని ఉపయోగంలోకి తీసుకువచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి వారి సహకారంతో ,బోర్సు ఏర్పాటు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కి అర్జీ –1 జిఎం లలిత్ కుమార్ కి శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేసు కుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులతో పాటు సున్నాల అశోక్, చిప్పకుర్తి మహేష్, కంది మురళి, విరబోయిన ప్రశాంత్, బద్రి వెంకటేష్,సంజీవ్, నాగరాజు, రాజేందర్,రాజేష్,సత్యం, శ్రీనివాస్, కుమార్ స్వామి, సింగరేణి సూపర్వైజర్ రవి, సుంకరి హరీష్, పొట్ట శరత్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం మహబూబ్నగర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 22 జనం రిపోర్టర్ నవ యువ చైతన్య యువజన సంఘం నందిమల్ల గ్రామం నందు నవ యువజన సంఘం అధ్యక్షులు దొమ్మర్ల రాజు ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం యువకులంతా పాల్గొని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి అనేటటువంటిది సాధ్యమని తెలియజేస్తూ గ్రామంలో పరిసరాలను శుభ్రపరుస్తూ పిచ్చి మొక్కలను వేరిపారేయడము ప్లాస్టిక్ వ్యర్థాలను తీసిపాడేయడము డ్రైనేజీలను పరిశుభ్రం చేయడము రోడ్లను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమంలో ప్రతి ఒక్క యువత పాల్గొనాల్సిందిగా తెలియజేస్తూ వారితో పాటు మమేకమవుతూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి యువకులందరినీ భాగ్యస్వామ్యం చేస్తూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి యువతరానికి స్వచ్ఛభారత్ కిడ్స్ లో భాగంగా డైరీలు టోపీలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ యువ చైతన్యం యువజన సంఘ సభ్యులు ముని అంజి శీను మణి వర్ధన్ శ్రీకాంత్ సంజీవ గోవిందు శివమణి అంజి రాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి...

రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 22. మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను తోపాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్ రికార్డ్ లు చెక్ చేశారు. సిబ్బంది పని తీరు అడిగి తెలుసుకొన్నారు. ట్రైనీ ఎస్ఐ తో మాట్లాడి పోలీస్ స్టేషన్ రికార్డ్స్, చేయవలసిన విధులు గురించి అధికారులను, సిబ్బంది నీ అడిగి తెలుకోవాలని సూచించారు. అనంతరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు సూచనలు చేశారు.




# క్లీన్ పొన్నూరు కు సహకరించండి: కమిషనర్ రమేష్ బాబు.

పొన్నూరు అక్టోబర్ 22. జనం రిపోర్టర్. పొన్నూరు పట్టణలో మంగళవారం కమిషనర్ రమేష్ బాబు జిబిసిరోడ్డు,బ్రాహ్మణ బజార్ ,శంకర మఠం,ఎస్ పి పి రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు.ఆయా ప్రాంతాలలో సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఎస్పిపి రోడ్డులో మ్యాన్ హెూల్ కుంగిపోవటంతో త్వరగా మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పట్టణ ప్రాంతంలో నూరు శాతం శానిటేషన్ కార్యక్రమాలు జరగాలని సిబ్బందికి ఆదేశించారు. పురపాలక సంఘ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి క్లీన్ పొన్నూరుకు సహకరించాలని కమిషనర్ రమేష్ బాబు కోరారు.సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మంత్రి కొలుసు పార్థసారథిని కలిసిన ఎస్సీ ఎస్టీ రిపోర్టర్స్ యూనియన్ సభ్యులు..

పొన్నూరు అక్టోబర్ 22. జనం రిపోర్టర్: ఈనెల 27వ తారీఖున విజయవాడ మాకినేని బసవ పున్నయ్యవిజ్ఞాన కేంద్రంలో ఎస్సీ ఎస్టీ రిపోర్టర్స్ అండ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ యూనియన్ ఆత్మీయ సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ అండ్ పి ఆర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని మంగళవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి 27న జరుగు యూనియన్ ఆత్మీయ సమావేశానికి రావాలని యూనియన్ సభ్యులు మంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పాత్రికేయ మిత్రుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి తప్పక హాజరవుతానని విలేకరుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామని రాబోవు రోజులలో పాత్రికేయ మిత్రుల ఐక్యతకు శుభసూచన అని అభినందించారు. అనంతరం ఈ గ్రూపు పాత్రికేయ మిత్రులు పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలు అందుకున్న వారు ఈ ఆర్గనైజేషన్ దినదిన ప్రవర్ధమానముగా వెలుగొందాలని ఆశీస్సులతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తప్పక హాజరవుతామని కూడా మాట ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ ఎస్టీ ఆత్మీయ కలయిక కు సంబంధించిన పాత్రికేయులు పాల్గొన్నారు.




# చందానగర్ పీఎస్ పరిధిలో లక్ష్మమ్మ అనే మహిళహా కనబడుటలేదు అని మిస్సింగ్ కేస్ నమోదు అయ్యింది..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్,22 (జనం రిపోర్టర్) శేరిలింగంపల్లి మండలం చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మమ్మ అనే మహిళ గత నాలుగు రోజులుగా కనబడుటలేదు అని శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీస్ స్టేషన్ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు, పోలీసులు తెలిపిన వివరాలు, 18.10.2024 న చెరుకుల శ్రీను, తండ్రిహా కీర్తిశేషులు లక్ష్మణ్, నుండి ఫిర్యాదు అందింది, వయస్సు: 40 సం , చందానగర్, సెల్ ఫోన్ నంబర్ : 9666169253, దీనిలో అతను ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు.కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే, 12.10.2024న సుమారు ఉదయం 06:00 గంటలకు ఫిర్యాదుదారు తన పనికి వెళ్ళాడు, అతని భార్య కూడా ఉదయం తన పనికి వెళ్ళింది, అతని పిల్లలు ఆడుకోవడానికి బయటికి వెళ్లారుహా అతని తల్లి/తప్పిపోయిన మహిళ పేరు లక్ష్మమ్మ భర్తహా కీర్తిశేషులు లక్ష్మణ్, వయస్సు: 59 సంవత్సరాలు, వృత్తి : గృహిణి, తను ఇంట్లో ఒంటరిగా ఉంటుంది.అతని తల్లి ఎక్కువగా కల్లు తీసుకుంటుంది, ఆమె మానసిక ఆరోగ్య పరిస్థితి గత 4 నెలల నుండి బాగా లేదు. ఇరుగుపొరుగువారు కూడా తల్లిని చూస్తున్నారు. దాదాపు సాయంత్రం 04:00 గంటల సమయంలో తన పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంట్లో తన తల్లి కనిపించలేదు. అతను తన తల్లి కోసం పరిసర ప్రాంతాలలో వెతికాడుహా అతని తల్లి గురించి ఇరుగుపొరుగు వారిని అడిగితే, వారు అతని తల్లి భోజన సమయంలో చూసామని, ఆ తర్వాత ఆమె కనిపించలేదని సమాధానం ఇచ్చారు. అప్పటి నుండి, అతను తన తల్లి కోసం బంధువులు, బస్టాప్‌లు, రైల్వే స్టేషన్ మరియు గుడిలో వెతికినా ఫలించలేదు. అతని తల్లి ఎత్తు 5.4 అడుగులు, తెలుపు రంగు, గుండ్రని ముఖం మరియు ఆమె తెలుగు, తమిళ భాషలలో మాట్లాడగలదు మరియు ఆమె నీలం రంగులో చీర కట్టుకుని ఉందని తెలిపారు. తన తల్లి ఆచూకీ కొరకుహా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకే ఎఫ్ఐఆర్. తెలంగాణ ఎస్‌హెచ్‌ఓలందరూ ఏవైనా ఆధారాలు ఉంటే దయచేసి పి.ఎస్‌కి తెలియజేయమని అభ్యర్థించారు. చందానగర్, సైబరాబాద్, ఫోన్ నంబర్ 27853911, 8712510404 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నం: 100/040 27853408..

# బస్సు డిపో పునర్ నిర్మాణం చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కలిగించండి






డా జాడి రామరాజు నేత న్యూస్ ఏటూరునాగారం అక్టోబర్ 22 మంగళవారం రోజున బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిది డా జాడి రామరాజునేత టీ జి ఆర్ టీ సి ఈ డి లిలితెలంగాణ రాష్ట్ర రోడ్ రహణ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ను కలిసి ఏటూరునాగారం బస్సు డిపో పునర్ నిర్మాణం చేసి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిదంగా ఏటూరునాగారం బస్సు డిపో పునర్ నిర్మాణం వలన మూడు రాష్ట్రాల ప్రజలకు కేంద్రంగా ఉండడమే కాకుండా రోజుకు లక్ష మంది ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు వ్యాపారాలుగా మరి అభివృద్ధి అయ్యే అవకాశం ఉంటదని టీజీ ఆర్ టి సి ఈ డి ఓ కి వివరించి చెప్పడం జరిగింది దీనికి స్పందించిన ఈ డి ఓ త్వరలో ఏటూరునాగారం బస్సు డిపో కు నిధులు కేటాయించి ఏజెన్సీ ప్రాంత వాసులకు బస్సు సౌకర్యం కల్పించే విదంగా చూస్తామని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం బస్సు డిపో 35 సంత్సరాల ఆదివాసి దళిత బహుజన మైనార్టీ వర్గాల కళ అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# మంచిర్యాల జిల్లా లోని రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్...**








రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 22. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో, మంచిర్యాల జిల్లాలోని రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు , ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...మంగళవారం నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదు ,ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని సిపి హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి ,మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే బిర్యాని ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ, అది శాశ్వతమైనది కాదు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ఉంటుందని ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మీ కదలికలని, మీ ఫోన్ నెంబర్లని సాంకేతిక ఆధారంగా ఎవరితో మాట్లాడుతున్నారు, ఏం మాట్లాడుతున్నారనేది, ఎం చేస్తునరనే పూర్తిస్థాయిలో పోలీస్ సర్వ లెన్స్ లో మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పిన ఎలాంటి నేరాలు పాల్పడకూడదు. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు రౌడీ షీటర్ అని మీ ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన, కొని సరఫరా చేసిన, అక్రమ రవాణా చేసిన, తాగిన, నిల్వ ఉంచిన చట్టపరమైన కేసు లు నమోదు చేయడం జరుగుతుంది. పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు. ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని, చట్టప్రకారం రామగుండము పోలీస్ కమీషనరేట్ నుండి బహిష్కరణ, ఆస్తుల జాప్తుకు అనుమతులు తీసుకోని చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. కొంతమంది ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించే సమయంలో రాళ్లు, చెప్పులు విసరడం, కర్రలతో కొట్టడం చేస్తున్నారు. ప్రతిదీ రికార్డు చేయడం జరుగుతుంది, దాని ప్రకారం చేసిన చర్యకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చట్టం నుండి తప్పించుకోవడం ఉండదు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే, రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో కొంతమంది ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలను వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, ఓ వర్గాన్ని, వ్యక్తులను కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా గుమ్మికుడి వర్గ పోరును రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై, మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించే వారిపై 24%ఇ%7 నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ (%ామీజ%) ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. గంజాయి, పిడిఎస్ రైస్, నకిలీ విత్తనాలు, గుట్కా, ఆర్గనైజ్డ్ క్రైమ్ పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోడం జరుగుతుంది. దానిలో భాగంగా అసంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రెండు లాడ్జిలను సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్నె ఎసిపి వెంకటేశ్వర్లు , బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, లక్షెట్టి పేట్ సీఐ నరేందర్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, మందమర్రి సీఐ శశి దర్ రెడ్డి, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జాలోద్దీన్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులోసామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం.



**పొన్నూరు అక్టోబర్ 22. జనం రిపోర్టర్:** పొన్నూరు మండలంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో పొన్నూరు వ్యవసాయ శాఖ సిబ్బంది నేతృత్వంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా వెల్లలూరులో గ్రామంలో జరిగిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎన్. వెంకటలక్ష్మి, రత్న మంజుల పాల్గొని ఎలుకల నివారణకు బ్రోమోడలిన్ మందును నూకలు నూనెతో 2:96.2 నిష్పత్తితో కలిపి విషపు ఎర ను తయారు చేయు విధానాన్ని సూచించారు. అనంతరం తయారుచేసిన ఎర ను100 గ్రాముల చొప్పున ఒక్కొక్క ప్యాకెట్ గా తయారుచేసి ప్యాకెట్లు 20 కలిపి ఒక ఎకరం రైతులకు పంపిణీ చేశారు. విషపు ఎరను పొలంలోని బొరియల దగ్గర ఉంచాలని సూచించారు. ఎరను తిన్న ఎలుకలు రెండు మూడు రోజులలో చనిపోతాయని రైతులకు వివరించారు. రైతులు స్వయంగా తయారు చేసేటప్పుడు చేతికి గ్లౌజులు వాడాలని తగు సూచనలు అందించారు. పొన్నూరు వ్యవసాయ సంచాలకులు రామకోటేశ్వరి, ఏవో దేగల వెంకట్రామయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, పార్లమెంటు స్థాయి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బర్రు రామారావు , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జి రామకృష్ణ , వెల్లలూరు రైతులు పాల్గొన్నారు.

# మోడెం వంశీని కోచ్ రాంరెడ్డిని అసోసియేషన్ సభ్యులను అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే




**భద్రాచలం అక్టోబర్ 22జనం రిపోర్టర్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని, సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద గిరిజనుడైన ఆదివాసి ముద్దుబిడ్డ, మోడెం వంశి ఇండియాకు బంగారు పతకాలు సాధించి ఇండియా యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా అనునిత్యం వెనకుండి వంశీకి శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని కూడా అభినందించడం జరిగింది. అంతేకాకుండా వంశీకి అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్ళటానికి, రాను పోను విమాన ఖర్చులకు గాను, మరియు ఇతర ఖర్చులకు గాను, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జీవి రామిరెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజీ, వీళ్లు వంశీకి సహాయం చేయడం జరిగింది కావున పవర్ లిట్టింగ్ అసోసియేషన్ సభ్యులను కూడా ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి ,( జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ) జీవి రామిరెడ్డి ( జిల్లా జనరల్ సెక్రెటరీ ) డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జిల్లా వైస్ ప్రెసిడెంట్) మహంతి వెంకటకృష్ణాజి ( జిల్లా కోశాధికారి) నవాబు భీమవరపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన మరో హామీ నెరవేర్చాన, మంత్రి లోకేష్



**జనం రిపోర్టర్ – బాపట్ల :**–యువగళం పాదయాత్రలో ఇచ్చిన మరో హామీ నెరవేర్చాన, మంత్రి లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు... పల్లం సరోజినీ ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలు అవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని సిటిజెన్ సర్వీసెస్ అందించనున్న మెటాతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ చారిత్రాత్మకం అని ఇచ్చిన హామీ అమలు చేసినందుకు , కూటమి ప్రభుత్వానికి మంత్రి లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన టిడిపి బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి....

## – తాసిల్దార్ లకు వినతి పత్రం అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ....





**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం: అక్టోబర్ 22. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ, డీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంథని, రామగిరి, కమాన్పూర్ మండల తహసిల్దార్ లకు వినతి పత్రం జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా యూనియన్లు మీడియాలు అనే వివక్షత లేకుండా, చిన్న పెద్ద అనే తారతమ్యం చూపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని అన్నారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, డిజిటల్ మీడియా, పిడిఎఫ్ పత్రికలు, యూట్యూబ్ వెబ్ న్యూస్ ఛానల్ లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అందరికీ ప్రభుత్వ ఫలాలు దక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోతుల జాన్, జిల్లా ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండలం అధ్యక్షుడు మామిడి స్వామి, ప్రధాన కార్యదర్శి కన్నూరి జెస్ , సభ్యులు మేదరి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# శంకరన్ కు నివాళి

**జనం రిపోర్టర్ – బాపట్ల :-** గాంధీగా పేరుగాంచిన ఎస్ ఆర్ శంకరన్ 90వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టరేట్ వద్ద శంకరన్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ పూలమాలలు వేసినివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్తిబాబు ఆర్డీవో గ్లోరియా ఇతర విశ్రాంత అధికారులు, మానం అప్పారావు, జీవి, డాక్టర్ పి పి సాయిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ 'మనోబంధు' వారు మానసిక దివ్యాంగులకు ఏర్పాటుచేసిన అంబులెన్స్ ను జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మనోబంధు మేనేజింగ్ ట్రస్ట్ బి. రామకృష్ణ రాజు, ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.






# కారుమూరు రెవెన్యూ గ్రామ సభకు 20 అర్జీలు నమోదు

**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** జిల్లా కలెక్టర్ బాపట్ల వారి ఆదేశాల మేరకు గతంలో రి సర్వే జరిగిన గ్రామాలలో గ్రామము సభలు నిర్వహించి వాటిపై వచ్చినటువంటి అభ్యంతరాలను సేకరించి వాటిని దు పరిష్కరించవలసిందిగా తెలియజేసి అన్నారు. కావున మంగళవారం రేపల్లె మండలం కారుమూరు గ్రామంలో రీ సర్వే కి సంబంధించి గ్రామ సభ నిర్వహించడమైనది. ఇందులో భాగంగా 20 అర్జీలు వచ్చి ఉన్నవిఅని ఆర్డిఓ రామలక్ష్మి తాసిల్దార్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పరిశీలన చేసి సాహితికమైన సమస్య అయితే వెంటనే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిష్కరించడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు సచివాలయం సిబ్బంది సర్వేయర్లు పాల్గొన్నారు




# కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

## – పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు






జూలపల్లి, అక్టోబర్ 22, జనం, రిపోర్టర్ పెద్దపెల్లి నియోజకవర్గం, జూలపల్లి మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వివిధ గ్రామాలకు చెందిన అరవై మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 60,06,960/– విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసారు.

# మహిళలకు దీపావళి కానుక

## – ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం
## – మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం
## – ఉచిత గ్యాస్ పథకానికి ఏడాదికి రూ.2,684 కోట్లు



**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 31వ తేదీ నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు దీపావళి కానుక ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఇప్పటికే 5 సంతకాలతో మేనిఫెస్టో హామీలను అమలు చేశామన్నారు. పింఛన్లు రూ .4000 పెంపు, అన్న క్యాంటీన్ ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, డీఎస్సీ నోటిఫికేషన్, స్కిల్ సెన్సెస్ తొ పాటు, ప్రస్తుతం సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పెట్టిందని చెప్పారు. ఈ నెల 31వ తేదీ దీపావళి సందర్భంగా దీపం పథకాన్ని మహిళలకు అందించనున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన %యిఎ%సూపర్ సిక్స్ హామీల్లో దీపం పథకం మహిళలకు ఉచితంగజెకెఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీనిలో భాగంగా దీపం పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా.... పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24 నుండి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేసామన్నారు. ఈనెల 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దన్నారు...ఇప్పుడు మళ్లీ మూడు గ్యాస్ సిలిండర్ల ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయని అన్నారు. అర్హత గల ఏ ఒక్క లబ్దిదారునికి ఈ పథకం రాలేదనే విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు రూ.25ల సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతి సిండర్ ధర రూ.851లుగా ఉందని వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల భారం పడుతుందని, అదే ఐదేళ్ళకు కలిపి రూ.13వేల 423 కోట్ల భారం పడుతుందని వివరించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా కార్యచరణ చేపట్టినట్లు వివరించారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం... శివప్రసాద్




**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం టీడీపి కార్యాలయంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ, నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన 27 కుటుంబాల బాధితులకు రూ.41 లక్షలు రూపాయల సీఎం రిలీఫ్%అ% ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేశ్, టీడిపి నాయకులు ఉన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు తో భీమా సౌకర్యం

**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరావు అన్నారు. పార్టీ సభ్యత నమోదు తో కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక అతిపెద్ద రాజకీయ పార్టీ టిడిపి అని చెప్పారు. టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రతి కార్యకర్తకు సభ్యత్వ నమోదు తో భీమాసౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పార్టీ సభ్యత నమోదు తో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు. వంద రూపాయల సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గతంలో సభ్యత్వం నుండి ప్రమాదవశాత్తు కార్యకర్తలు మరణిస్తే రూ .2 లక్షలు భీమా సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం రూ .5 లక్షల వరకు భీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. సహజ మరణనికి రూ .10 వేలు భీమ సౌకర్యం ఉందన్నారు. గతంలో కంటే అధికంగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కనిపిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో భీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సభ్యత్వ నమోదు చేసేందుకు నియోజకవర్గంలో మొత్తం 15 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. మండలానికి ముగ్గురు చొప్పున ప్రతి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మురంగా చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్తకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, నాయకులు సాయి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# చేతి వృత్తి దారులకు రుణాలు మంజూరు చేయాలి.



రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్ చేతివృత్తిదారులకు కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేసి చేతివృత్తులను ప్రొత్సహించాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి రామలక్ష్మీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాలతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికి చేతివృత్తులను ప్రోత్సహించేందుకు సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపట్టక పోవడం బాధాకరమని బాలాజీ అన్నారు. పాలకప్రభుత్వాల చేయూత లేక పోవడంతో వృత్తి దారులు తమ వృత్తులను కొనసాగించలేక పోతున్నారని దీంతో ఆయా వృత్తి దారులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేతి వృత్తులను కుల వృత్తులను ప్రోత్సహిస్తామంటూ 56 కార్పొరేషన్ల ను ఏర్పాటు చేసినప్పటికీ నయాపైసా నిధులు కేటాయించకుండా వృత్తి దారులను మోసం చేసిందని బాలాజీ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేతివృత్తి దారులకు రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని, బి.సి, ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా 50 శాతం సబ్సిడీతో రూ. 5 లక్షలు రుణాలను సొంత పూచికతుతో మంజూరు చేయాలని రాష్ట్ర జనాభాలో 30 శాతంగా ఉన్న చేతివృత్తి దారులకు 25 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి బోండా వ్యాపారులు ఖాళీ అయిన వాటిని మున్సిపల్ ట్రాక్టర్ల కార్మికులకు ఇవ్వాలి

**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** పట్నంలోని కొబ్బరి బోండాల వర్తకులు వాడిన కొబ్బరి బొండాలను గోతాల్లో ఉంచుకొని మున్సిపల్ ట్రాక్టర్లు మాత్రమే ఇచ్చి రేపల్లె పట్నంలో శానిటేషన్ మెరుగుపరచడానికి తోడ్పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కట్టమంగ తెలియజేసినారు ఈరోజు పట్నంలో ఉన్న కొబ్బరి బోండాల వర్తకలతో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది మున్సిపల్ కమిషనర్ శ్రీ కే సాంబశివరావు గారు మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాలైన పెనుమూడి రోడ్డు పేటేరు రోడ్ ఆరవపల్లి రోడ్ నిజాంపట్నం రోడ్ లో సదరు వాడిన కొబ్బరి బొండాలను పడవేయడం వలన రేపల్లె పట్టణంలోనికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగటమే కాక పట్టణ ముఖద్వారాలు కొబ్బరి బోండాలతో దర్శనమిస్తున్నాయని అందువలన వర్తకులు పట్టణం పరిశుభ్రతకు సహరించాలని కోరారు మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు సదరు బోండాలను వారికి అందిస్తే దోమలు నిల్వ ఉండే అవకాశము లేకుండా ఉంటుంది అని వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో శ్రీ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు...

# మైసమ్మ దేవాలయానికి 11,000/- రూపాయలు గ్రామ పెద్దలకు అందించిన "వడ్ల నందు..!!



వికారాబాద్ మండలం ప్రతినిధి ధరూర్ అక్టోబర్ 22 (జనం రిపోర్టర్) ధారూర్ మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో మైసమ్మ ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని, ఆలయానికి టైల్స్ ఏర్పాటు నిమిత్తం గ్రామ పెద్దలకు 11వేల రూపాయలు అందిచిన, వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు". ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అమర్నాథ్, చెంద్రయ్య, బిజెపి అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, కొండాపూర్ కలాన్ మాజీ సర్పంచ్ పరమేష్, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట కూత తర్వాత గడ్డిని తగలబెట్టరాదు



అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 22 జనం రిపోర్టర్ వరి పంట కోత తర్వాత రైతులు గడ్డి అవశేషాలను తగలబెడుతున్నారని దీనివల్ల భూమి సారం కోల్పోతుందని జిల్లా ఏడిఏ దామోదర్ అన్నారు. మంగళవారం కొత్తకోట డివిజన్ ఏ .డి .ఏ దామోదర్ అమరచింత మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అరవింద్ విస్తరణ అధికారులు శివ, మల్లేష్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు వరి పంట కోసిన తర్వాత గడ్డిని , పంట అవశేషాలను తగలబెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు.రైతులు వరి పొలంలో ఒక టన్ను వరి గడ్డిని కాల్చడం వల్ల 5.5 కేజీల నత్రజని, 2.3 కేజీల భాస్వరం, 25 కేజీల పోటాష్, 400 కేజీల సేంద్రియ కర్బనం ఎరువులు భూమికి అందకుండా నష్టపోతున్నామని వివరించారు.అదేవిధంగా నేలలోని ఉష్ణోగ్రతలు పెరిగి భూమిలోని పోషకాలను మొక్కలకు అందించే సూక్ష్మ జీవులు చనిపోవడంతో పాటు, సేంద్రియ కర్బనం కూడా తగ్గిపోయి గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అయ్యే విష వాయువులు వెలువడి వాయు కాలుష్యం జరిగి తీవ్రంగా నష్టపోతామని తెలియజేశారు. కాబట్టి రైతులందరూ పంట కోత తర్వాత గడ్డిని, అవశేషాలను కాల్చకుండా వాటికి విలువలు జోడించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పంట వ్యర్థాలను పశువుల మేతగా,వంట చెరకుగా, బయోగ్యాస్ కు, జీవన ఏరువులుగా , కంపోస్టు ఎరువు తయారీకి వాడుకోవాలని, పంట అవశేషాలను మట్టిలో కలిపి దున్నడం ద్వారా భూసారం పెరిగి తద్వారా భూమికి నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని రైతులు ఈ పద్ధతులను అనుసరించి పంటలు అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. ఈ విషయాన్ని విస్తరణ రైతులకు అవగాహన కల్పించాలని దామోదర్ విస్తరణ అధికారులను ఆదేశించారు.

# కొంపల్లి ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న 7మంది ని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు..!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం రిపోర్టర్)** వికారాబాద్ పోలీస్ స్టేషన్ మరియు టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు వికారాబాద్ టౌన్ పీఎస్ పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఒక ఫామ్‌హౌస్ పైన దాడి చేసి పేకాట ఆడుతున్న 07 మంది సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 19,250 రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు, 1 కారు మరియు 2 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని వారి పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.



# మోడల్ అసోసియేషన్ అఫ్ దళిత్ ఎంప్లాయిస్

**- ఎ. పి "మేడ్" బాపట్ల జిల్లా "మేడ్**




**జనం రిపోర్టర్ - బాపట్ల :-** బాపట్ల లో పార్లమెంట్ సభ్యులు తేన్నేటి కృష్ణ ప్రసాద్ ను మోడల్ అసోసియేషన్ అఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఎ. పి "మేడ్" బాపట్ల జిల్లా "మేడ్" ప్రధాన కార్యదర్శి పులి శేషగిరిరావు సారధ్యములో కలసి లోక్ సభ ప్యానెల్ స్పీకర్ గా ఎన్నిక కాబడినందుకు అభినందిచారు. ఈ సందర్భం గా శాలువాలతో పూలమాలలతో సత్కారించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతు రాష్ట్ర ములో దళిత ఉద్యోగుల పట్ల అన్ని విషయాలలో వివక్షత కొనసాగుతున్నది కనుక మీరు దళిత ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిచాలి అని విజ్ఞప్తి చేశారు. దళిత ఉద్యోగులను కావాలి అని వివిధ రకాలు గా ఇబ్బందులు పాలు చేస్తూ బదిలీలలో, ప్రమోషన్లలో,అప్రాధాన్య స్థానాలలో నియమించటం, వారి ఆత్మ గౌరవ విఘాత కార్యక్రమాలతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఖచ్చితంగా మీ సమస్యల పరిష్కారం లో తాను సహాయ, సహకరాలు అందిస్తాను అని అన్నారు తనకు అభినందనలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో మేడ్ నాయకులు జడ వినయ్ కుమార్, రాజకిరణ్, సురేష్%ట%, నాగభూషణం, నెల్లూరు మదనమోహన్, కొడాలి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరులకు నివాళి

రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్ పోలీస్ విధి నిర్వహణలో 24 గంటలు ప్రజలకు రక్షణగా ఉండటం వలన ప్రజలు సుఖంగా రాత్రి సమయంలో నిద్ర పోగలుగుతున్నారని రూరల్ సీఐ సురేష్ బాబు అన్నారు. మంగళవారంపోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా పోలీసు విధి నిర్వహణలో అమరులైన పూడివాడ గ్రామానికి చెందిన కట్టుపల్లి వెంకటేశ్వర్లు మరియు కాసాని శివాంజనేయులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేపల్లె రూరల్ సిఐ మరియు నగరం ఎస్ఐ భార్గవ్ అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించి వారు మాట్లాడుతూ. లా అండ్ ఆర్డర్ పరిరక్షణలోనూ విధి నిర్వహణలో అలుపెరుగక 24 గంటలు విధి నిర్వహణలో ఉండే పోలీసులు కొన్ని సమయాల్లో అనుకొని సంఘటన వలన మృతి చెందడం జరుగుతుందని అటువంటి వారికి ఘన నివాళు లర్పిస్తున్నామన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**జనం న్యూస్, నార్వల:** సుల్తాన్ పేట సమీపంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు యువకులు గాయపడ్డారు. ఈ రోడ్డు ప్రమాదంలో సుల్తాన్ పేటకు చెందిన నొసం భాను ప్రకాశ్ రెడ్డి (19) మృతి చెందగా, మండల కేంద్రంలోని చైతన్య కాలనీకి చెందిన ప్రణీత్ (16), సతీష్ (16) గాయాల పాలయ్యారు. గాయపడ్డ వారిని వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.







# దీపావళి స్టాల్స్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన కమిషనర్.

**పొన్నూరు అక్టోబర్ 22. జనం రిపోర్టర్:** దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలో దీపావళి సామాగ్రి అమ్మేందుకు స్థలాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్థానిక శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి దేవస్థానం వెనుక ఉన్న సంస్కృత కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. స్టాల్స్ ఏర్పాటుకు మ్యాపింగ్, వినియోగదారుల రాకపోకలు, ప్రమాదం జరిగితే నివారించేందుకు చర్యలు తదితర విషయాలపై సిబ్బందితో చర్చించారు. స్టాల్స్ కు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు.







# నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**రేపల్లె అక్టోబర్ 22 జనం రిపోర్టర్** అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పని సీఐ మల్లికార్జునరావు తెలియజేశారు మంగళవారం రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ కి రాబడిన సమాచారము మేరకు రేపల్లె మండలంలోని సింగుపాలెం గ్రామంలో పేకాట ఆడుచున్న నలుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి %=౦% 3100/- రుపాయలు స్వాదీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచనున్నట్లు తెలియపరచినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామాల్లో పేకాట కోడి పందాలు ఆడితే నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొమురం భీమ్ జయంతి



**ఎటపాక అక్టోబర్ 22జనం రిపోర్టర్** చింతూరు,అక్టోబర్22: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో కొమురం భీమ్ 124 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత కళాశాలలో కొమురం భీమ్ చిత్రపటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అసఫ్ జాహి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ అనీ , నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా పద్ధతిలో పోరాదరని, ఇతను అడివిని జీవనోపాధిగా చేసుకొని నిజాం నవాబుల అధికారాలను తోసిపుచ్చాడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ఉండేటటువంటి భూములను నాన్ ట్రైబల్స్ కొనకుండా పీసా చట్టం ఏర్పాటు చేయబడిందన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అమరుడు కొమురం భీమ్ అనీ,పోరాట పటిమను గురించి సవివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి దారుర్ అక్టోబర్ 22 (జనం రిపోర్టర్) ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్, అల్లాపూర్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వంతో సరైన పరిపాలనను అందిస్తున్న భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, బిజెపి అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మణికంఠ, అల్లాపూర్ మాజీ సర్పంచ్ యాదగిరి, యువ నాయకులు అనిల్, రమేష్, శివ, నవీన్, నరేష్, అంజి, వీరేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలపల్లిలో హెూటల్స్ పై దాడి

**- జనం రిపోర్టర్ పత్రిక వార్తకు స్పందన**



మొగల్తూరు,అక్టోబరు22: జనం రిపోర్టర్: హెూటల్స్, రెస్టారెంట్ లలో గృహఉపయోగ గ్యాస్ సిలెండర్లు ఎదేచ్ఛగా వాడుతున్నారంటూ జనం రిపోర్టర్ పత్రిక లో మంగళవారం వచ్చిన కదనానికి అధికారులు స్పందిచారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమర్ రెడ్డి ఆదేశాలతో ముత్యాలపల్లిలో పలు రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో సివిల్ సప్లయిస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు దుకాణాలపై పౌరసరఫరాల చట్టం 6ఎ ఎసెన్షియల్ కమో డిటిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి మూడు హెచ్పి, ఆరు భారత్ గ్యాన్ వంట సిలెండర్లను స్వాదీనం చేసుకున్నారు. హెూటల్స్, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులు వాణిజ్య అవసరాలకు విధిగా కమర్షియల్ సిలెండర్లు మాత్రమే వాడాలని డొమిస్టిక్ గ్యాస్ వాడరాదని నిబంధనలకు విరుద్ధంగా వాడితే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. గ్యాస్ డీలర్లు డెలివరీ చేసే బోయిస్ ద్వారా గృహాలకు మాత్రమే డొమెస్టిక్ గ్యాస్ మాత్రమే సప్లయ్ చేయాలని వ్యాపారులకు డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లు ఇవ్వకూడదని కమర్షియల్ బండలు మాత్రమే వాడాలని సూచించారు. ఈ దాడిలో తహసీల్దార్ రాజ్ కిషోర్ ఇన్చార్జ్ సివిల్ సప్లయిస్ డిటి డి.సుగుణ సంధ్య, పోడూరు సిఎస్ డిటి కె.పి నాగదేవి, యలమంచిలి సిఎస్ డిటి అయితం సత్యనారాయణ, స్థానిక విఆర్వోలు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఏఎన్ఎంల వేతనాలు తక్షణమే చెల్లించాలి..!!

**- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్..!!**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్)** నేడు వికారాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి ని కలిసిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మరియు ఏఎన్ఎంలు ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎనేమ్లకు గత పది నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మొత్తంగా ఒక్కొక్కరికి 227,000 రావాలి నిరుపేద కుటుంబానికి చెందిన ఈ యొక్క ప్రభుత్వం పది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమని నెలకు 22,750 వచ్చే నెలసరి వేతనాలపైనే జీవనాధారం ఉందని త్వరలోనే వారికి పది నెలల వేతనాలు చెల్లించాలని ఏజెన్సీ తరఫునుండి ఆర్డర్ కాపీలు ఇవ్వాలని లేనియెడల జిల్లా మొత్తంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ దోమ మండల అధ్యక్షులు సునీల్ నాయక్ ఏ నేమ్ లు చిన్నమ్మ,సత్తి భాయి, సబిత, సంధ్య, అనిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు...



## ఎల్కలపల్లి గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యం వలన స్థానిక విధి దీపాలు తొ పాటు అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వదిలేశారు.

**– ఎవరు కూడా అధైర్య పడవద్దు పూర్తిస్థాయిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తాం...**

**రామగుండం: జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 22. మంగళవారం ఎల్కలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం లో మనాలి రాజ్ ఠాకూర్ ప్రజలతో మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు, ఏలాంటి సమస్య ఉన్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ దృష్టికి, స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ,ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్నయా అనే విషయం తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బొందలగడ్డగా మార్చడం జరిగింది, కానీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం ఇలాంటి సమస్య ఉన్న స్థానిక నాయకులకు, స్థానిక శాసనసభ్యుల వరకు తీసుకురావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.



## నివాసాల మధ్య నిలిచిపోతున్న వర్షం నీరు.

మొగల్తూరు,అక్టోబరు22: జనం రిపోర్టర్: గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాలు, నివాసాల మధ్య నీరు నిలిచిపో వడంతో స్థానికులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజూ ఏదొక సమయంలో సుమారు గంట సేపు వర్షం కురవడంతో రహదారులు గోతుల తో పాటు, నివాసాల మధ్య వర్షపు నీరు నిలిచిపొయింది. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్ నుండి వెంప రహదారి, మొగల్తూరు కోట వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద, శివాలయం వద్ద నివాసాల మధ్య నీరు నిలిచిపోయింది. సంబందిత అధికారులు స్పందించి కనీసం రోడ్ల పై,నివాసాల మధ్యనీరు నిలిచిపోవడంతో దోమలు పెరిగి ప్రజలకు విషపు జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వర్షపు నీరు నిలవ ఉండకుండా కచ్చా డ్రెయిన్లు తవ్వించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన రఘురాములు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ధరూర్ అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) ధరూర్ మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన రఘు రాములు సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగ కలవడంజరిగింది.

## పిడిఎస్ యు అర్థశతాబ్దోత్సవ సభను జయప్రదం చేయండి

**– పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత..!!**

**– ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. ( పిడిఎస్యు ) వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి . శ్రీనివాస్..!!**




**లివికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం రిపోర్టర్)** పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సరస్వతీ జూనియర్ కళాశాలలో పిడిఎస్ యు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్దోత్సవ సన్నాహాక సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీలా పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజం కోసం సాగె పోరాటంలో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. కామ్రేడ్ జాజిరెడ్డి, జే.సి.ఎస్. ప్రసాద్, వారి అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో కేసులను నిర్బంధాలను అధిగమించి విప్లవోద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం పిడిఎస్ యు విద్యార్థి సంఘం అని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 75 సంవత్సరాలు అయినా ఇంతవరకు పేదవారికి విద్య, వైద్యం, ఉపాధి, దొరకడం లేదు అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించబోయే పిడిఎస్ యు అర్థ శతాబ్దోత్సవ సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, బి. మహేందర్, నవీన్ , విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల కొరత.

**ఎటపాక అక్టోబర్ 22జనం రిపోర్టర్**

**-ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు ఎరువుల విక్రయం ఇదేమని ప్రశ్నిస్తే రైతు భరోసా కేంద్రాల్లో కొనుక్కోండి,మా ఖాతాదారులకే ఇస్తామని జవాబు**

**-ఎరువులు ఎం ఆర్ పి ధరలకే విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**-ఆర్ బి కే కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి**

**-అధిక ధరలకు అమ్మే ఎరువుల షాప్ ల ముందు -సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.**

**-సిపిఎం మండల కార్యదర్శి ఐ వి**



రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు కొరత ఉందని, అదే సమయంలో ఎరువుల షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఐ వి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఐ వి కోరారు. అసంపూర్తిగా ఉన్న అన్ని ఆర్బికె కేంద్రాలను త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు లేకపోవడంతో ప్రైవేట్ ఎరువుల దుకాణాలను ఆశ్రయిస్తే అధిక ధరలకు అమ్ముతున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఐ వి అన్నారు. ఇదేమని ప్రశ్నించిన రైతులకు ఆర్బికె కేంద్రాల్లో కొనుక్కోమని వ్యాపారులు సలహాలిస్తున్నారు. స్టాక్ లేదని, ఖాతాదారులకే ఇస్తామని చెప్తున్నారని అన్నారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతులతో కలిసి ఎరువుల షాపుల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టిక లు ఏర్పాటు చేసేలా, రైతులందరికీ ఎమ్మార్పీ ధరలకే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయంతో అప్పుల పాలు అయిన రైతులుకు ఎరువులు అందుబాటులో లేకపోవడం, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తుండడం తో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఐ వి అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే ప్రైవేట్ వ్యాపారులు కూడా ఎమ్మార్పీ ధరలకే ఎరువులు ఉన్ అమ్మేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో మండల ఎగ్రికల్చర్ ఆఫీసు ముందు కూడా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గ్రామసభల ద్వారా భూ సమస్యకు పరిష్కారం: తహసిల్దార్ జియావుల్ హక్.

**పొన్నూరు అక్టోబర్ 22. జనం రిపోర్టర్:** గ్రామసభల ద్వారా భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పొన్నూరు తహసిల్దార్ మొహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. మంగళవారం మండల%శీ%లోని దండమూడి గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు.గ్రామంలో భూసమస్యలపై 9 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో రీసర్వే భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న దేశదారు బాటిల్స్ పట్టుకున్న టాస్కర్స్ పోలీసులు.

**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 22. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని, రామగుండం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ ఎస్సై, సిబ్బంది కలిసి పట్టుకొని అతని వద్దనున్న బ్యాగ్ ను తనిఖీ చేయగా, 200 దేశ దార్ బాటిల్స్ ని గుర్తించడం జరిగింది. వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు ఎర్కిచేతల రాజమల్లు పోచం, మహారాష్ట్ర అని మహారాష్ట్ర నుంచి రైలు మార్గం ద్వారా తీసుకోని వచ్చి రామగుండం చుట్టుపక్కల ప్రాంతాల్లో అమ్మడం కోసం తీసుకువచ్చానని తెలుపడం జరిగింది. నిందితున్ని, అతని వద్ద స్వాధీనం చేసుకున్న దేశదార్ బాటిల్స్ ని, తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రుడికి ఆర్థిక సహాయం

**జనం రిపోర్టర్ వేలేరుపాడు** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రమ్మ కోట గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రుద్రకోట గ్రామానికి చెందిన గాదె అనిల్ కుమార్ కుటుంబాన్ని ఆయన మిత్రులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.చిన్న వయస్సులోనే అనిల్ చనిపోవడం చాలా బాధాకరం అని,వారి కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ పూడ్చలేరు అని అన్నారు.తనతో పని చేసిన మిత్రులందరూ కలిసి అతని యొక్క ఖమ్మం ఎంప్లాయిస్ గ్రూపు మరియు భద్రాచలం ఎంప్లాయిస్ ,అదేవిధంగా కరీంనగర్,వరంగల్,కర్నూల్,తమిళనాడులో ఉన్న తోటి ఉద్యోగులందరూ కలిపి(డీలర్స్ ,డిస్ట్రిబ్యూటర్స్) 1,42,116/-(లక్ష నలభై వేల నుట పదహారు రూపాయలు)తన భార్యకి రుద్రాంకోటలో తన ఇంటివద్ద అందజేయడం జరిగింది. సహాయం చేసిన అనిల్ మిత్రులందరికీ కుటుంబ సభ్యులు పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజానాట్యమండలి ఆరేటికి సన్మానం.

గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవంం ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ఆరేటి రామారావు కు మంగళవారం తాడేపల్లిగూడెం లో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన సాహితీ కళా జాతర కార్యక్రమంలో సన్మానం చేశారు. కళాజాత కార్యక్రమాలలో ప్రజా సమస్యలను సాహిత్యా రూపంలో ప్రజలకు చేరువ చేసినందుకుగాను శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కమిటీ సభ్యులు ఆరేటిని సన్మానించి మెమోటో లు అందించారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి సభ్యులు ఆరేటి ని అభినందించారు.



## కాకుమాను మండలంలో సామూహిక ఎలుకల నివారణ



**( కాకుమాను అక్టోబర్ 22 జనం రిపోర్టర్)** మండల పరిధిలోని వరి పండించే 11 గ్రామపంచాయతీలు నందు గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే బ్రోమోడయోలిన్ అను రసాయన మందు అందిస్తున్నారు. ఈ విషపు ఎర తయారీ కొరకు 96 పాళ్ళు నూకలు రెండు పాళ్ళు విషం మందు రెండు పాళ్లు వేరుశెనగ నూనె రెండు గ్రాములు బ్రోమోడయోలిన్ ఉపయోగించి కలిపి రైతులకు 10 గ్రాములు చొప్పున చిన్నచిన్న పేపర్ ప్యాకెట్లలో రైతులకు పంపిణీ చేయడం జరిగినది అన్నారు.అనంతరం గరికపాడు మరియు తెలగాయ పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ద్వారా ఎలుకల మందు పంపిణీ చేయడం జరిగినది. మరియు ప్రకృతి వ్యవసాయ విభాగం నుంచి రజిని మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో ఉన్న దోమను నివారించడానికి ఆవు మూత్రం ఆవు పేడ మరియు తూటాకు ఉపయోగించి కషాయం తయారు చేసుకునే విధానం గురించి రైతులకు వివరించడం జరిగినది. తద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో దోమ నివారణ చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతుసేవా కేంద్ర సిబ్బంది మరియు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ఆయాగ్రామ రైతులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

**– వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ నిల్వలను స్వాధీనం....**



**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 22. జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ,కమీషనర్ (ఎఫ్ ఎ సి ) ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది మంగళవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ నిల్వలను స్వాధీనం చేసుకొని దుకాణ నిర్వాహకులకు జరిమానా విధించారు. అడ్డగుంటపల్లి లోని లక్ష్మీ కిరాణా దుకాణం నిర్వాహకులకు రూ 20,000 జరిమానా విధించారు, అలాగే ప్లాస్టిక్ ఉపయోగిస్తుండడంతో పాటు పళ్ళ వ్యర్థాలు ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేస్తున్న పళ్ళ వ్యాపారి ఒకరికి రూ. 15000 మరొకరికి రూ 5000 జరిమానా విధించారు. నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు.

## చేనేత ఉత్పత్తుల సొసైటీని సందర్శించిన అంతరాష్ట్ర బృందం ప్రతినిధులు





**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 22 జనం రిపోర్టర్** వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని చేనేత ఉత్పత్తుల సొసైటీని అంతర్ రాష్ట్ర బృందం ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. సొసైటీ లో చీరలను తయారుచేసి వచ్చిన లాభాలను పంచుకునే స్థాయికి కార్మికులు ఎదిగారని ఇది సంతోషించదగ్గ విషయమని కర్ణాటక నాబార్డ్ డీజీఎం సతీష్ కర్త అన్నారు. మగ్గాలపై ఎన్ని చీరలు నేస్తున్నారు, ఎలాంటి చీరలు నేస్తున్నారని చేనేత కార్మికులు అడిగి తెలుసుకున్నారు. సొసైటీ అభివృద్ధి వివరాలను సీఈఓ శేఖర్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సొసైటీలో ప్రతి కార్మికుని భాగస్వామి చేశామని అందువల్లే సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. కంపెనీలోని లాభాలలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం చేశామని శేఖర్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఎన్జీవో ప్రతినిధులతో పాటు నాబార్డ్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి స్వయం ఉపాధి కార్మికులకు అందించాలని లక్ష్యంతో అమరచింతకు క్షేత్రస్థాయి పర్యటన కోసం వచ్చామన్నారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ తమ రాష్ట్రాలలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులకు వివరించి ఇలాంటి సొసైటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం హన్మేశ్ చారి, కర్ణాటక డిజిఎం సతీష్, బర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆత్మకూరు డిసిసి బ్యాంక్ మేనేజర్ నబి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి ఏవో ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**జనం రిపోర్టర్ జీలుగుమిల్లి** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులగూడెం పంచాయతీలో అగ్రికల్చర్ ఏవో గంగాధర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతూ భూమి సమతుల్యాలను కాపాడటం సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం అధిక కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని నియంత్రించి ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే విధంగా సలహాలు సూచనలు ఇచ్చారు రైతులకు దేశవాళీ ఆవుల యొక్క ఆవశ్యకత ఆవు మూత్రం పేడలో నేలకు, మొక్కలకు, ఉపయోగపడే బ్యాక్టీరియా సూక్ష్మజీవులు ఉండునని జీవామృతం పంచ కావ్య ఘనజీవామృతం వాడకం వలన భూమిలో సూక్ష్మజీవుల యొక్క వృద్ధిరేటు పెరిగి సేంద్రియ కర్జన పదార్థం తయారవుతుందని తద్వారా నాణ్యమైన ఉత్పత్తులు పెంపొందితాయని తెలియజేశారు అలాగే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో గంగాధర్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది. సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన గ్రామ అధ్యక్షుడు రాయి సుబ్బారావు, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



